Andhra Jyothi Dt 01/01/14



# 2014... మెట్రోకు చాలా కీలకం

## ప్రాజెక్టులో సింహభాగం పూర్తి: హెచ్ఎంఆర్ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: నగర ప్రజలు మెరుగైన ప్రజా రవాణా కోసం ఎదురుచూస్తున్నారు. అది మెట్రో రైలుతో సాధ్యమవుతుందని నమ్ముతున్నారు. వీరి అంచనాలకు తగ్గట్టుగానే మెట్రో రైలు పనులు జరుగుతున్నాయి. రద్దీ ప్రాంతాల్లో పనులు జరుగుతున్న చోట వాహన చోదకులకు ఇబ్బంది ఉండకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ప్రజల సహకారం వల్లే పనులు చకచకా సాగుతున్నాయి. పిల్లర్ల నిర్మాణం, సెగ్మెంట్ల ఏర్పాటు, వయా డక్ట్‌లు, స్టేషన్ల పనులు ఇలా అన్నింటా ఎల్‌అండ్‌టీ ఇంజనీర్లు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వీరికి హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఇంజనీర్లు సైతం సహకరిస్తున్నా రు. 2014 సంవత్సరం మెట్రో ప్రాజెక్టుకు చాలా కీలకం. ఈ ఏడాది ప్రాజెక్టులో ఎక్కువ శాతం పూర్తవుతుంది. 2015 ఉగాదికి ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.




## హ్యాపీ.. న్యూ ఇయర్